732) ఘుజ్జరి

ప॥ ఇంతేపో వారివారిహీనాధికములెల్ల। పంతాన తా మేపాటిభాగ్యము నాపాటే॥

చ॥ అందరిలో దేవుడుండు అందధికులు గొందరు। కొందరు హీనులై కుందుదు రింతే।
చెంది వీచేగాలొకటే చేనిపంటా నొకటే। పొంది గట్టికొలుచుండి పొల్లు కదబడును॥

చ॥ పుట్టుగందరి కొకటే భూమిలో యేలికలును। వెట్టిబంట్లు గొందరై వీగుదు రింతే।
చుట్టి వరి గురుమతో జొన్న గింజ సరిదూగు। తెట్టలై మేలొకటికి తీలొకటికాయ॥

చ॥ కోరి శ్రీవేంకటపతికుక్షిలోనే లోకములు। అరయ గిందెడు మీదెడై వున్న వింతే।
యీరీతి నితనిదాసు లెక్కిరి పాడవులకు। తారి కిందికి దిగిరి దానవులై కొందరు॥